# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

## COMMERCIAL-LEASE/RENT

★**AUSHAPUR, GHATKESAR:** Commercial space 7000 Sft, G+3 floors available with Lift, Parking for Banks, Offices, Hospital, Clinics/Diagnostics, Hostels on Lease/Rent at Vinoothna Heights, Service Road, Aushapur Highway. Call: 8297489322
**NT-320303**

## LEASE / RENT

★**15000 Sft E/W Facing Building 5** Floors, (Single floor also OK), Beside CBR School @ Thukkuguda, Suitable for Hostel, Banks, Hospital, Godowns, # 9885066626
**NT-310111**

## TO-LET

★**3250, 6250 Sft Commercial** Space for Rent, Vanasthalipuram Contact: 9030822828, 9177957139.
**NT-26558**

★**3300 Sft. Ground** Floor available for Rent. Contact: 9030822828, 9177957139.
**NT-26553**

## WANTED

★**Wanted: Courier Pickup Boys:** P/F Time, Good Salary + Fuel Exp. & Incentive at Begumpet, Hyd. Contact: 9391213418, 040-40258797.
**NT-310228**

★**Wanted Counter Salesboys, Asst.** Incharges Min. 10th-Degree (Fresh/Exp), Accounts Exe. (Degree, 1-3yrs Exp.) to work at Veg. Bakery. Mob: 9246342148.
**NT-318388**

★**ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు** మార్కెటింగ్ ఏజెంట్స్/ టెలికాలర్స్ కావలెను. మంచి జీతం, కమీషన్ మరియు 10 లక్షల విలువ చేసే కారు గిఫ్ట్‌గా ఇవ్వబడును. Uppal. Ph: 9493448315.
**NT-315748**

★**Required Female Telecallers, Fixed Sly** 10K+Inc, No Target, 10th to Any Degree, Pass & Failed And Freshers Limited Vacancies At Uppal. Ph: 9398177430, 9322251949.
**NT-317960**

★**జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి** లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయిన ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657.
**NT-317923**

★**రామకృష్ణ గ్రూప్ Hyd., VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల** సేవకు, బేబి కేర్, ఇంటి/వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5,000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
**NT-320502**

★**న్యూస్ ఛానల్‌లో ఎడిటింగ్ అనుభవం** గల వీడియో ఎడిటర్స్ అర్జెంట్‌గా కావలెను. జీతం: 20k + బస్‌పాస్ సౌకర్యం కలదు. సంప్ర: 8555012282.
**NT-Raj**

★**Wanted Lady Receptionist (age** between 30-40), Lab Technicians for Diagnostic centre at Saidabad. Good salary, Ph:9392445557.
**NT-318042**

★**Wanted ITI/Diploma Candidates** (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676.
**NT-318339-All**

## WANTED

★**Wanted DMOS, RMO, Gynecologist,** Receptionist, Sisters, Wardboys, Brothers, Marketing PROs Pharmacists at Balapur. Ph: 9502266888, 8790355019, 9441854964.
**NT-320506**

★**నిరుద్యోగులకు జీవితాన్ని మార్చేసే** అద్భుత అవకాశం: VRS, రిటైర్డ్ అయిన (M/F), గృహిణులు, యువతీ యువకులు & ఏజెంట్స్‌కు ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్. మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును @ ఉప్పల్ రింగ్ రోడ్. ఫోన్: 8317650709.
**NT-Amar**

★**సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. ఫర్నిచర్** షోరూంలో పనిచేయుట కొరకు ఇంటర్ or డిగ్రీ, మంచి జీతం 28 రోజులు ట్రైనింగ్ ఇవ్వబడును. తెలుగు మాట్లాడు వారు సంప్ర: 9849533221.
**NT-318395**

## ACCOUNTANT

★**Wanted Female ACCOUNTANT Experienced** in TALLY with GST and DTP Operators for DESIGNING OFFICE in Himayathnagar. Contact: 9246509038. GOOD SALARY
**NT-318391**

## JOBS

★**ప్రముఖ కార్పొరేట్ రియల్ ఎస్టేట్‌లో పనిచేయుటకు రిసెప్షన్,** అడ్మిన్, టెలికాలర్స్, మార్కెటింగ్ టీమ్స్, సేల్స్ మేనేజర్స్, మార్కెటింగ్ మేనేజర్స్ & పర్సనల్ సెక్రటరీ కావలెను. జీతం: 15K to 50K. Office: Nagole, Contact: 9848347281, 7075970559.
**NT-318382**

★**PROs, Telecallers and Marketing** Executives required for a Big Real Estate Company. Starting Salary 15K per Month. Please Contact: 8555910004.
**NT-322791**

★**Marketing Executive & CRM Assistant** Wanted for authorised KIRLOSKAR CARE., Power Links # 12-5-48/1, GHMC Village Road, Moosapet., pranavpowerlinks@gmail.com, : 6305202885
**NT-1992**

★**ఫ్యాషన్ జువెల్లరీ నగలను షాపులకు** అమ్ముటకు పార్ట్‌టైమ్ సేల్స్‌మెన్ వెంటనే కావలెను. పద్మారావు నగర్. సంప్రదించండి: 8374839715, 9441131425.
**NT-95252**

## COMPUTER TEACHERS WANTED

★**A Large International NGO is** looking for Competent Computer Teachers to work in ZPHS Schools at various locations at Medchal - Malkajgiri District, Hyderabad. Please Contact: 9700139746, 9663588337 for more details.
**NT-318034**

## CHANGE OF NAME

★**I, Mupparapu Satish Kumar S/o.** Mupparapu Subhash Gupta R/o. H.No. 11-12-122, Plot No.107, Sri Ramakrishna Puram Road No.2, Saroornagar, R.R. Dist-500035, T.S. Changed my name from Mupparapu Satish Kumar to Mupparapu Satish Gupta for all Purposes
**NT-320505**

★**I, PARSHA LINGAM** S/o. PARSHA PEDDA BALAIAH, R/o. P.No. 344, Prashanth nagar, Vanastalipuram, Ranga Reddy, T.S. changed my name as **"PARSHA LINGAM GOUD** S/o. LATE PARSHA PEDDA BALAIAH GOUD"
**NT-320507**

★**I, Dodlapati Madhu Kumar,** S/o. Dodlapati Eedaiah, R/o. H.No. 4-73, Ekvaipally, Kadthal (M), R.R Dt., T.S-509858. In my educational Records (SSC, Intermediate, Degree), my name wrongly mentioned as Abula Madhu Kumar. Correct name is **Dodlapati Madhu Kumar**
**NT-320508**

## CHANGE OF NAME

★**I, Divyanand** S/o Jai Kishore Gupta R/o 7-1-621/565, F-402, Ms Padmavati Residency Sanjeev Reddy Nagar, Ameerpet, Hyderabad, Telangana -500038 have changed my name from **Divyanand to Divyanand Gupta** for all purposes
**NT-9071**

★**I, Kudikala Sahithi,** W/o. Kudikala Raghavender, R/o. H.No. 2-3-110/1, Road No. 1/F, Adarsh Nagar Colony, Nagole, Hyderabad-500068, T.S. I changed my former name/ surname of **Kudikala Sahithi to Kudikala Divya,** W/o. Kudikala Raghavender for future purposes
**NT-320509**

## LOST

★**I, MAHESH MOHANAN, S/o. MOHANAN** SHANKARAN, R/o. A-Block-507, Vajra Sree Nivasam, Raghvendra Colony, High Tension Lane, Kondapur, Hyderabad, Telangana State, I have Lost My Indian Passport bearing No. Z4196505 (File No. HY3070353625117), is Lost While travelling from Home - Vajra Sree Nivasam to Galaxy Apartment Kondapur. If Anyone Found please Contact. 8978126765
**NT-310346**

★**1, PANTULU SATHISH S/o. Sri Pantulu** Eashwarji, H.No. 5-1-328/A/57, Ambedkar nagar, Shaikpet Nala, Golconda, Hyd.TS. lost my Original GIFT DEED OF House Bearing No.8-1-339/17/12, BJR Nagar, Film Nagar, Jubilee Hills, Gift Deed Document NO.3307/2019, Reg.at SRO Banjara Hills, While Travelling from Apollo Hospital To Ambedkar Nagar, on 28th - Sept. 2023. If found cont. 8886433256
**NT-320304**

★**I, VEERAMALLA SRIKANTH S/o. VEERAMALLA** VENKATAIAH R/o. H.No:- 7-8/C, Bank Colony, Pedda Amberpet, Abdullapurmet, Ranga Reddy, T.S. I have lost my original SALE DEED DOCUMENT No. 4273/2017. In the Name of VEERAMALLA SRIKANTH & Link Document No's:- 111/2017, 2624/2016, 4398/2016, 5785/1997, 9730/1989. Plot No:- 131 Southern Part admeasuring 122 sq.yds, or 102.00 sq. mts, in Sy no's:- 136, 138, 139, 140 & 141 of Bank Colony, Lost above said original & link Documents wile traveling from my house to LB Nagar. if anybody found call:- 9948011994
**NT-320504**

★**I, THUMU SREENIVASULU REDDY S/o.** THUMU THIRUPATHI REDDY, R/o. Flat No: B4 1901, My Home Avatar, Narsingi, Gandipet; R,R, Dist, Hyd, Pin-089, Lost the Original Sale Deed, bearing document No. 1175/2020, if found pls contact me. 8886755555
**NT-318341**

★**I, Smt. G.Swathi,** W/o Sri. G.Ganesh, R/o at 8-61/A/1, Dwaraka Nagar, Boduppal, Medchal Malkajgiri, I have lost my Original Sale deed Document No. 3009/2012, While travelling by service auto from madheenaguda to Miyapur, if found Please Call: 9346475640
**NT-320510**

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




అవార్డులను ప్రదానం చేస్తున్న టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్

# త్వరలో మరో 1000 కొత్త బస్సులు

- టీఎస్ ఆర్టీసీ దేశానికే ఆదర్శం
- శ్రావణమాసం, రాఖీ పౌర్ణమి చాలెంజ్‌లో వరంగల్ ఫస్ట్, నల్గొండ సెకండ్
- సిబ్బంది సమిష్టి కృషితోనే సంస్థకు సత్ఫలితాలు
- రాబోయే 100 రోజులు అత్యంత కీలకం
- అవార్డుల ప్రదానోత్సవంలో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్

చిక్కడపల్లి, అక్టోబర్ 7 : వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు మరింతగా చేరువై దేశానికే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ ఆర్టీసీ) ఆదర్శంగా నిలిచిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని టీఎస్ ఆర్టీసీ కళాభవన్‌లో శనివారం శ్రావణమాసం, రాఖీ పౌర్ణమి చాలెంజ్‌లతో పాటు జోనల్ స్థాయి ఉత్తమ ఉద్యోగులు, ఎక్స్ ట్రా మైల్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ హాజరై ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా రాఖీ పౌర్ణమి చాలెంజ్, శ్రావణ మాసం చాలెంజ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన రీజియన్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ గత రెండేళ్లలో సంస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. క్లిష్ట పరిస్థితులను తట్టుకొని తన కాళ్ల మీద తాను నిలబడగలిగే స్థాయికి సంస్థ ఎదగడం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. సంస్థ అందించిన ప్రతి చాలెంజ్‌ను సిబ్బంది విజయవంతం చేశారన్నారు. రాఖీ పౌర్ణమికి రికార్డు స్థాయిలో ఒక్క రోజులో రూ.22.65 కోట్ల రాబడి రావడం గొప్ప విషయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇంత మొత్తంలో ఆదాయం రాలేదని తెలిపారు. దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతితో పాటు శుభముహూర్తాలు వస్తున్నాయని, రాబోయే 100 రోజులు సంస్థకు ఎంతో కీలకమని చెప్పారు. నవంబర్, డిసెంబర్‌లో 1000 కొత్త డీజిల్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, కృష్ణకాంత్, పురుశోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్, రఘునాథరావు, సీఎఫ్ఎం విజయ పుష్ప, సీసీవోఎస్ విజయ భాస్కర్, సీసీఈ రాంప్రసాద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**రాఖీ పౌర్ణమి చాలెంజ్‌లో..**

- ఫస్ట్ బెస్ట్ రీజియన్ వరంగల్ రూ.లక్ష
- సెకండ్ బెస్ట్ రీజియన్ నల్గొండ రూ.75వేలు
- థర్డ్ బెస్ట్ రీజియన్ కరీంనగర్ రూ.50వేలు

**శ్రావణ మాసం చాలెంజ్‌లో..**

- ఫస్ట్ బెస్ట్ రీజియన్ వరంగల్ రూ.లక్ష
- సెకండ్ బెస్ట్ రీజియన్ నల్గొండ రూ.75వేలు
- థర్డ్ బెస్ట్ రీజియన్ ఆదిలాబాద్ రూ.50వేలు



శనివారం మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ గుప్తా

# కూకట్‌పల్లికి మరో ఐదు కోర్టులు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 7 :రాష్ట్ర ప్రభుత్వం కూకట్‌పల్లి కోర్టుకు అదనంగా మరో ఐదు కోర్టులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ద గోవర్ధన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి కోర్టులో కొత్తగా 14వ అదనపు జిల్లా కోర్టు, అదనపు సీనియర్ కోర్టు, మూడు అదనపు జూనియర్ కోర్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి కోర్టు ఒక కోర్టుగా ప్రారంభమై 19 కోర్టులకు చేరుకుందని, రాబోయే రోజుల్లో తెలంగాణలోనే పెద్ద కోర్టుగా ఆవిర్భవించనున్నదని తెలిపారు. అదనపు కోర్టులను మంజూరు చేసిన ప్రభుత్వానికి బార్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మల్లేశ్, ప్రధాన కార్యదర్శి రమేశ్, హరిశంకర్‌రెడ్డి, డేవిడ్‌రాజు, హర్షవర్ధన్‌రెడ్డి, మధుసూదన్, శ్రీలత, శివకృష్ణ, జ్యోత్స్న, స్వేత, చంద్రశేఖర్, గోపాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, బాలాపీర్ లు ఉన్నారు.

# సీఎం అల్పాహారం పథకం భేష్

**బీసీ కమిషన్ సభ్యుడు సీహెచ్.ఉపేంద్ర**

నాంపల్లి కోర్టులు, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ) : పేద విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ప్రారంభించడం హర్షనీయమని బీసీ కమిషన్ సభ్యుడు సీహెచ్.ఉపేంద్ర హర్షం వ్యక్తం చేశారు. బావిభారత పౌరులను తీర్చిదిద్దేందుకు విద్యార్థుల కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను తీసుకువచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యారంగంలో అనేక మార్పులు వచ్చాయని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి ఉదయాన్నే టిఫిన్లు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని తెలిపారు. మంచి మనస్సుతో ఈ పథకాన్ని రూపకల్పన చేసినందుకు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల తరపున, తెలంగాణ అడ్వకేట్ జేఏసీ తరపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# ప్రత్యేక పాస్‌పోర్ట్ డ్రైవ్‌తో దరఖాస్తుల పరిశీలన వేగవంతం

సిటీబ్యూరో, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ): పాస్‌పోర్ట్ ప్రక్రియలో మరింత వేగవంతంగా సేవలు అందించేందుకు శనివారం నగరంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు, పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల్లో ప్రత్యేక పాస్‌పోర్ట్ సేవలు అందుబాటులో ఉంచామని హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ దాసరి బాలయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.